
ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి నల్గొండ జిల్లా
గురువారం 07-05-2026
పేజీలు :08



## పెన్ పహాడ్ పిహెచ్ఎన్‌గా బెల్లంకొండ పద్మ

పెన్ పహాడ్, మే 6 ( విజన్ ఆంధ్ర):



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన పబ్లిక్ హెల్త్ నర్స్ (పిహెచ్ఎన్) గా బెల్లంకొండ పద్మ బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా నల్లగొండ జిల్లాలోని ఓగోడు పిహెచ్‌సిలో హెల్త్ సూపర్ వైజర్‌గా విశేష సేవలు అందించిన ఆమె, ఇటీవల పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. నూతన పిహెచ్ఎన్ నియామకంతో మండల పరిధిలోని క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గర్భిణీలు, బాలింతల సంరక్షణతో పాటు ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె అనుభవం ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. అనంతరం పద్మ మాట్లా డుతూ.. సిబ్బంది సహకారంతో మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తా నని,రికార్డుల నిర్వహణ, వ్యాక్సినేషన్ ప్రక్రియపై ప్రత్యేకదృష్టి సారిస్తానని అన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకుకు సమన్వయంతో పనిచేయాలి

### ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి
### మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 6,(విజన్ ఆంధ్ర)

స్వచ్ఛ సర్వేక్షణ్-2026లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర ఆదేశించారుమున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్వచ్ఛ సర్వేక్షణ్, సిటిజన్ ఫీడ్‌బ్యాక్,త్రాగునీటి సరఫరా,పారిశుధ్యం,డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం,అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అధిక సంఖ్యలో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ నమోదయ్యేలా మెప్మా సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఫీడ్‌బ్యాక్ ప్రాముఖ్యతను వివరించి= కోడ్,మొబైల్ యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిసరాలను శానిటేషన్ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలని,ఇంజినీరింగ్ శాఖ ద్వారా కనీస మౌలిక వసతులు (మిగతావార్త 2వ పేజీలో )

## ఉపాధి హామీ కూలీలు ఎండకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి...

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 6 విజన్ ఆంధ్ర:



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మేళచెరువు ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగ స్వామి పరిశీలించారు.అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీళ్ల డబ్బాలను అందించి ఎండదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పనులతో పాటు ప్రాణాలను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,వార్డు సభ్యులు, సూరపల్లి వెంకటేష్ ,సభావత రఘునాయక్,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్ ,ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు నరసింహ,టెక్నికల్ అసిస్టెంట్ భీమన పల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రైమ్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునిగంటి రాజు గౌడ్, బద్దుల పెద్ద మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, ఎండి హర్షద్, కారోబార్ పున్నం యాదగిరి, పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్
### పానగల్ రైతు వేదికలో రైతు వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు.
### సాయిల్ హెల్త్ కార్డుల మంజూరు ప్రక్రియ ప్రారంభం



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే 6 (విజన్ ఆంధ్ర)

రైతులు డిమాండ్ ఉన్న పంటలను, ఆయా భూములకు అనుకూలమైన పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు అధిక లాభాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహిస్తున్న రైతు వారోత్సవంలో భాగంగా మూడవ రోజైన బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో జిల్లాసహకార శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని, ఆయా గ్రామాలలోని భూములకు అనుగుణం గా పంటలు వేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైతే డ్రైవ్‌లా భూముల సారవంతం పరిశీలిస్తామని తెలిపారు.రైతులు ఒకే పంటను పండించకుండా అన్ని రకాల పంటలు పండించాలని, ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు, కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పంటలు పండించాలని సూచించారు. పండించిన పంటల ద్వారా అధిక లాభాలు పొందేందుకు ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు వినియోగించుకోవాలని చెప్పారు. వరిలో ఎల్లప్పుడూ దొడ్డు బియ్యం కాకుండా డిమాండ్ ఉన్న సన్న బియ్యం, ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రైతులకు సూచించారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, త్వరలోనే సేకరణ పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. రైస్ మిల్లర్లు, లారీలు, వర్షం తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏర్పడిందని, మిల్లర్లు, హమాలీల సమస్యలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, ఆర్ అండ్ బి శాఖ మాత్యులతో చర్చించి అధిగమించామని తెలిపారు.ప్రస్తుతం ధాన్యం తరలించేందుకు 900 లారీలు ఏర్పాటు చేశామని, కేవలం 20 రోజుల్లో 3 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం మిల్లులలో అన్లోడింగ్ సమస్య లేదని స్పష్టం చేశారు.తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న భూమిలో రైస్ మిల్ ఏర్పాటుకు నాబార్డ్ అధికారు లతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలకు పాస్ పుస్తకాలు లేకుండా భూభారతి వివరాల ఆధారంగా ఆన్‌లైన్‌లో లోన్లు మంజూరు చేయాలని డీసీబీ సీఈఓను ఆదేశించారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకార శాఖ సొసైటీల ద్వారా అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్షిస్తున్నారని, వారం పది రోజుల్లో ధాన్యం తరలింపు పూర్తవుతుందని తెలిపారు. రైతులు ఎల్లప్పుడూ వరినే సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఏసిఎస్ అధ్యక్షులు నాగరత్నరాజు, సహదేవరెడ్డి, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, ఎల్డీఎం శ్రామిక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ పాల్గొన్నారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ అధ్యక్షత వహించారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు

### రవాణాశాఖ కోదాడ యూనిట్ కార్యాలయంలో సేవలు వేగవంతం చేయాలి
### రవాణా డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి.

కోదాడ, మే 06 (విజన్ ఆంధ్ర):



ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఉమ్మడి నల్గొండ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్ వాణి అన్నారు. బుధవారం కోదాడ మండలం పరిధిలోని గుడిబండలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కోదాడ యూనిట్ ఆఫీస్ కార్యాలయ భవనాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అద్దె భవనాల్లో తరచు కార్యాలయాలను మార్చడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని సొంత భవనాల ఏర్పాటుతో ప్రజల సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు. కోదాడ యూనిట్ కార్యాలయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. విశాలమైన స్థలంలో ప్రశాంత వాతావరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో కోదాడ రవాణా శాఖ యూనిట్ కార్యాలయానికి రెండు ఎకరాల భూమి కేటాయింపుతో కొత్త కార్యాలయం కార్యాలయం ఏర్పాటుకు అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిస్ట్రిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఎస్ జయప్రకాష్ రెడ్డి, కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని షేక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి ఆర్ చరణ్, గుడి బండ సర్పంచ్ నాగయ్య, పలు రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలి

**మునగాల, మే06 (విజన్ ఆంధ్ర)**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాసనసభ పక్ష ఉప నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మండల పర్యటనను పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ బుధవారంపత్రిక ప్రకటనలోతెలిపారు, గురువారం కోదాడ పట్టణంలోనిగుండుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని, ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ వెళు తూ మార్గమధ్యలో గురువారం ఉదయం 10 గంటలకు మునగాల మండలకేంద్రంలోని తెలంగాణ తల్లివిగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని, అనంతరం కోదాడ పట్టణంలో మధ్యాహ్నం జరగనున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు, కావున మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, హరీష్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గురువారం ఉదయం మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికి ఆయన పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

## సోలార్ వినియోగం పై రైతులకు అవగాహన

**చిలుకూరు మే 06 ( విజన్ ఆంధ్ర )**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారంలో భాగంగానేడు చిలుకూరు మండల పరిధిలో రైతులకు సోలార్ వినియోగం గురించి అవగాహన సదస్సును విద్యుత్ శాఖ తరపున చిలుకూరు మండల కేంద్రం రైతు వేదికలో ఏర్పాటు చేయటం జరిగింది. కావున ఇట్టి అవగాహన కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి రైతులు, సర్పంచులు,ఉపసర్పంచ్లు ప్రజా ప్రతినిధులు, రైతు సంఘ నాయకులు పాల్గొనాలని ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చండూరు మున్సిపల్ చైర్మన్

**చండూర్, మే 6, (విజన్ ఆంధ్ర)**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన పాశం యాదిరెడ్డి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, వార్డు కౌన్సిలర్లు బుషిపాక వాసు,కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ పాల్గొన్నారు.కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య,ఎస్.కె ఖలీల్, మోగుదాల వెంకన్న,షేక్ సలీమా షరీఫ్ హాజరయ్యారు.వార్డు ఆఫీసర్లు జి.శ్రీరాములు,బి. సాయిరాం,బిల్ కలెక్టర్ జి. రమేష్‌తో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు గజ్జెల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

**చిలుకూరు, మే 06 విజన్ ఆంధ్ర)**

చిలుకూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొండాపురం గ్రామంలో నేడు గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ అధికారి ఏఈ పత్రిక ప్రకటనలో తెలిపారు. కారణం కొండాపురం కొత్త సబ్ స్టేషన్ కు 33 కెవి లైన్ లాగుతున్నారు మరియు 11కేవీ కొండాపురం లైన్ లో చెట్టు కొమ్మలు కొట్టె కార్యక్రమం వున్నది కావున ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం

**మునగాల, మే06 (విజన్ ఆంధ్ర)**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పడిశాల నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరీ ముత్యాలు, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్ ,వెంకన్న, శివ, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

**ఆత్మకూర్(ఎం), మే 6 (విజన్ ఆంధ్ర)**

ఆత్మకూరు ఎం మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద రైతు బత్తిని నర్సయ్య రోజు మాదిరిగా పశువులను మేముతుండగా విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందినది విద్యుత్ ట్రాన్స్ ఫారం తక్కువ ఎత్తు ఉండడం వలన ప్రమాదం జరిగింది సుమారు 60000 వేల ఖరీదు కలదు అని రైతు కన్నీరు పెట్టారు ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు.

## రైతులే దేశానికి వెన్నముక ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ మే 6 (విజన్ ఆంధ్ర ):**



నకిరేకల్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన "రైతు వార్షికోత్సవం" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ "రైతులు దేశానికి వెన్నుముఖ. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. రైతుల సంక్షేమం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. రైతు భరోసా, ఉచిత విద్యుత్, పంట బీమా, కనీస మద్దతు ధరతో కొనుగోళ్లు వంటివి కొనసాగిస్తున్నాం" అని తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటాం. దళారుల బెడద లేకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తోంది అని హామీ ఇచ్చారు.అనంతరం రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సాగునీరు, విత్తనాలు, ఎరువుల సమస్యలపై రైతులు లేవనెత్తిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల, మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత, మండల వ్యవసాయ అధికారి జానీ, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన భర్త

**కోదాడ, మే 06 (విజన్ ఆంధ్ర):**



పట్టణంలోదారుణ ఘటన చోటుచేసుకుంది. శిరీష(23) అనే మహిళను ఆమె భర్త కత్తితో పొడవడంతో తీవ్ర రక్త స్రావంజరిగింది. కుటుంబ సభ్యులువెంటనే ఆమెను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలలో ఉంచారు. మృతురాలికి ఒక బాబు ఉన్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకుకు సమన్వయంతో పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలని తెలిపారు.వేసవి కాలంలో నగరంలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు.వేసవి తీవ్రత దృష్ట్యా నగరంలోని ప్రధాన ట్రాఫిక్ సిగ్నల్స్,జంక్షన్ల వద్ద ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా షేడ్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. రాములు,అసిస్టెంట్ సిటీ ప్లానర్ జె. కృష్ణవేణి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. అశోక్,అసిస్టెంట్ ఇంజినీర్ అసీమ్ బాబా,రెవెన్యూ ఆఫీసర్ జి. శివరామ్ రెడ్డి,వార్డు అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లింగరాజుపల్లి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**ఆత్మకూర్(ఎం), మే 6(విజన్ ఆంధ్ర):**



లింగరాజుపల్లి గ్రామ అభివృద్ధి కోసం గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి నిధులు కేటాయిస్తా అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా యూత్ నాయకులు ఎర్ర నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**బీబీనగర్, మే 6 (విజన్ ఆంధ్ర)**

బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ గా మెట్టు శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ గారి సమక్షములో బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతల చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూ బీబీనగర్ పీఏసీఎస్ నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తూ రైతులకు సకాలంలో ఋణాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు సేవ చేయడం ఎంతో అదృష్టం అని వారికి ఎలాంటి కష్టాలు ఎదురు కాకుండా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తామని తెలిపారు.

## హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, మే 6 (విజన్ ఆంధ్ర)**



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికల్లో భాగంగా చిన్నరావులపల్లి గ్రామంలో టీబీ ముక్త భారత్ అభియాన్ ఆరోగ్య శిబిరంను గ్రామ సర్పంచ్ కొమిరె శ్రీకాంత్, మండల వైద్యాధికారి డా. మౌనిక రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, హెల్త్ క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల అందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ముఖ్యంగా 150 మందికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించారు. అందులో 110 మందికి ఛెస్ట్ ఎక్స్-రే తీశారు.అలాగే 20 స్పుటమ్ శాంపిల్స్ సేకరించారు.బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పీ జోష్నా, హెల్త్ అసిస్టెంట్స్ ( విజయ, సరస్వతి, భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్, శాంతకుమారి, పద్మజ, టీబీ డిస్ట్రిక్ట్ సూపర్వైజర్స్, ఎక్స్-రే టెక్నీషియన్, ఆశా వర్కర్లు ఉప్పలమ్మ, అనిత, భాగ్యలక్ష్మి, అరుణ, పద్మ, భద్రమ్మ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బీబీనగర్, మే 6 (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రంలో నూతన వడ్లు కొనుగోలు (ఐకెపి)కేంద్రాన్ని ప్రారంభించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లిగోలి పింగళి రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ ఎండి జాకీర్, ఎపిఎం మీనా,సిసిశ్రీలత వార్డుసభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, మంగ అశోక్, సోమ శివ , నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్ర సుదర్శన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి జంగయ్య, పంజాల వేణు గౌడ్, కాసుల సాయి గౌడ్, పొట్ట శరత్,యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, వీవో అధ్యక్షురాలు పొట్ట సరిత, వీవోఏ మమత, పద్మ, అలివేలు, లావణ్య, నాగమణి, ఆకుల భారత్, మనోజ్, ఉపేందర్, శివ, నాని, నితిన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మట్టమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

పెన్ పహాడ్, మే 06 ( విజన్ ఆంధ్ర):



మండలంలోని నాగుల పహాడ్ గ్రామంలో బూర్గుల మట్టమ్మ దశదిన కర్మ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై, మట్టమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టమ్మ గారి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ పరంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, నారాయణ కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అభినయ్, సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్లు కోడి నాగరాజు, నాగుల వాసు, సంకరమద్ది సుధీర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు మామిడి జానమ్మ, కందుకూరి నరేష్, ఒగ్గు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలకవర్గం ముగింపు సభలో ఎమ్మెల్యే

నకిరేకల్, మే 6 (విజన్ ఆంధ్ర ):



నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకవర్గ ముగింపు సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ "మున్సిపాలిటీ అభివృద్ధికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఇప్పటికే ?15 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాం" అని తెలిపారు."ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సహకరించాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంట నమోదు లేక ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన

గుండాల, మే 6 (విజన్ ఆంధ్ర)



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో పంట నమోదు జరగకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. తమ ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై సమాచారం అందుకున్న అధికారులు వెంటనే స్పందించారు.ఏడీ శ్రీనివాస్ గౌడ్ గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి రైతు భూమి పాసుబుక్, ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలతో కొనుగోలు కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణతో పాటు గ్రామ రైతులు కాలి వెంకన్న కూరేళ్ల స్వామి మలిపెద్ది వెంకటరెడ్డి నాయని వెంకటరెడ్డి జోగు మల్లయ్య మలిపెద్ది వేణు విపికే హేమావతి సంఘ బంధం అధ్యక్షురాలు మొగలిపాక ఆగమ్మ మాదిరెడ్డి వెంకటరెడ్డి నోముల నరసయ్య కొమ్మూరి మధు పాల్గొన్నారు.

## పాలేరు వాగులో జోరుగా ఇసుక అక్రమ రవాణా

### నామమాత్రపు కేసులతో సరిపెడుతున్న పోలీసులు..?

### కనిపించని మైనింగ్ అధికారుల పర్యవేక్షణ

కోదాడ, మే 06 (విజన్ ఆంధ్ర):



రామాపురం క్రాస్‌రోడ్ సమీపంలోని పాలేరు వాగులో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా భారీగా ఇసుక తరలింపు జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రవాణాపై పోలీసులు అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ అవి నామమాత్రంగానే ఉంటున్నాయని స్థానికులు అంటున్నారు. మరోవైపు మైనింగ్ శాఖ అధికారులు మాత్రం కనుచూపుమేరలో కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు.పాలేరు వాగు నుంచి నిరంతరం ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడటంతో పాటు వాగు పరిసర ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

కోదాడ, మే 06 (విజన్ ఆంధ్ర):




రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడిని సాధించాలనీ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుపతమ్మ పేర్కొన్నారు బుధవారం రైతు వారోత్సవాల పురస్కరించుకొని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు...పంటల వైవిధ్యం పెంపు, మార్కెటింగ్ అవకాశా లపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ బషీర్ మాట్లా డుతూ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కమిటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బషీర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరైతులు మల్లేశ్వరి, వ్యవసాయ ఏడిఏ ప్రశాంతి, ఏవో పాలెం రజని,పాల్గొన్నారు

## నకిరేకల్ మున్సిపల్ పాలకవర్గం ముగింపు కార్యక్రమం లో చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ మే 6 (విజన్ ఆంధ్ర ):



నకిరేకల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ , కౌన్సిలర్లు పల్లె విజయ్, చింత స్వాతి శివమూర్తి పదవీకాలం నేటితో ముగియనున్న సందర్భంగా వారికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, మంత్రి కేటీఆర్ గారి సమర్థ నాయకత్వంలో నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో చైర్మన్, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించారని తెలిపారు..బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లే పార్టీగా నిలిచిందని, నకిరేకల్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో చైర్మన్, కౌన్సిలర్ల కృషి విశేషమని కొనియాడారు. ప్రతి సమస్యకు తక్షణ స్పందన ఇస్తూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నాకు చేరవేస్తూ ఆ సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసారని ప్రశంసించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి, వార్డుల వారీగా అభివృద్ధి జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని చెప్పారు. పారదర్శక పరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని తెలిపారు..ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ నిలిచిపోతుందని,మంచి పనులుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన కాంక్షించారు..నకిరేకల్ మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తల సమన్వయం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని, భవిష్య త్తులో కూడా ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

## అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

### కేటీఆర్ వ్యాఖ్యలపై

### ఎమ్మెల్యే వేముల వీరేశం ధ్వజం

నకిరేకల్ మే 6( విజన్ ఆంధ్ర ):



బుధవారం నాడు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ "కేటీఆర్ మాట్లాడిన మాటలు చూస్తుంటే ఒంటి నిండా అహంకారంతో మాట్లాడినట్టు ఉంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని నోటికొచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదు. పాలనకు పనికిరారని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టినా మీకు అహంకారం తగ్గలేదు" అని ధ్వజమెత్తారు."వరంగల్‌లో శృతి ఎన్‌కౌంటర్ చేసింది నువ్వు కదా. 'వరి వేస్తే ఉరి' అని చెప్పింది మీరు కాదా? రుణ మాఫీ చేస్తామని రైతుల్ని మోసం చేస్తే, మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసి చూపించింది. ఈ రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు కేంద్రంగా మార్చిన ఘనత మీదే" అని విమర్శించారు."కేసీఆర్ ఒక్కనాడైనా అసెంబ్లీకి వచ్చారా? ప్రజా సమస్యల మీద మాట్లాడారా? సోనియా గాంధీ తెలంగాణ ఇస్తేనే నువ్వు మంత్రివి అయ్యావు. లేకుంటే ఏమయ్యేవాడివి? ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిన కుటుంబం గాంధీ కుటుంబం. ఈ రాష్ట్రాన్ని దోచుకు తిన్న కుటుంబం కేసీఆర్ కుటుంబం. దొర అహంకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నడూ క్షమించదు" అని అన్నారు."రామారావు నువ్వు పెద్దడ్రామా రావు. అధికారం లేక పిచ్చి కూతలు కూస్తున్నావు. నేడు మేము ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 6 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే. బీజేపీ తీసుకొచ్చిన ప్రతి నల్ల చట్టం వెనక బీఆర్ఎస్ పార్టీ ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

## రైతుల అభివృద్ధి సహకార శాఖ ధ్యేయం

**మునుగోడు మే 06(విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారంవ్యవసాయ శాఖ సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు, నలగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మునుగోడు మేనేజర్ రాగిణి అధ్యక్షతన జరిపారు ముఖ్య అతిథిగా చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ హాజరయ్యారు, నియోజకవర్గం లోని సహకార సంఘం అధ్యక్షులు ,మునుగోడు నియోజకవర్గంలోని 5 సహకార సంఘాలు ద్వారా నియోజకవర్గంలోని రైతులకు అందుతున్న సేవలను పి. సుఖేందర్ కార్యదర్శి గుర్తుచేస్తూసహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణములు 2025 26 సంవత్సరంలో దాదాపు 2016 మందికి గాను 36 కోట్ల 80 లక్షల రూపాయలు రుణాలు పంపిణీ చేశారు,ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16 కోట్ల 14 లక్షలు రుణమాఫీ అయిందని తెలియజేశారు, నియోజకవర్గంలోనీ రైతులకు కావల సిన విత్తన ములు విరివిరిగా అమ్మకాలు దాదాపు 16 కోట్ల వ్యాపారాన్ని రైతులకు అందుబాటునుంచి సేవలు చేయడం జరుగుతుంది అని అన్నారు, ఇట్టి సంఘాల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని సేకరించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు రబ్బీ సీజన్లో 50వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 10 కోట్ల డబ్బులు జమ జరిగేటట్లు చేశారు, ఇట్టి 5 సంఘాల్లో 2025 26 సంవత్సరంలో నూతన సభ్యత్వాలు చేర్చుకోవడం జరిగిందని తెలిపారు, ఇట్టి సంఘాలు ప్రతి సంవత్సరంలో ఆడిట్ రిపోర్ట్ ప్రకారంగా దాదాపు 30 లక్షల లాభాల్లో ఉన్నాయి ఇటి 5 సంఘాల్లో మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు 100 మీ గోదాం కొత్తగా నిర్మించి ఆఫీసుకు రెండు అంతస్తు బిల్డింగ్ కట్టారు, రైతు సేవ సహకార సంఘం చండూరు నందు 500 మెట్రిటన్ గోడౌన్ నూతనంగా నిర్మించిన నిర్మాణంలో ఉన్నది చండూరు మండల రైతులకు మరింత సేవ చేసేందుకు గోదాము నందు అట్టి ప్రాంత రైతులకు ఎరువులు నమ్మకం జరుపుటకు తెరట్టుపల్లి నందు గోదాము ఏర్పాటు చేశార సహకార కేంద్ర బ్యాంక్ జిల్లా వారి ద్వారా అందిస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక, గోల్డ్ లోన్, ఫిక్స్ డిపాజిట్లు, గృహ లోన్లను ప్రతి ఒక్క రైతులు వినియోగించుకోవాలని సూచించారు, ఉద్యానవన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీ ద్వారా వస్తున్న వివిధ రకాల మొక్కలను పెంచి పంట దిగుబడి ఎక్కువగా తీసుకోవాలని రైతులకు వివరించారు,ఈ కార్యక్రమంలో. ఏడిఏ వేణుగోపాల్, తహసిల్దార్ ఎన్ నరేష్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ జ్యోతిర్మయి,సీనియర్ ఇన్స్పెక్టర్ రమేష్,ఆడిటర్ రేణుక, కమలాకర్,ూవీజ సెక్రెటరీ రఘుపతి, ఉద్యానవన శాఖ విద్యాసాగర్,ఏవో పద్మజ, నియోజకవర్గంలోని ఏఈవో లు, నరసింహ,యాదగిరి,వాజిద్ అంబేద్కర్,శివన్నగూడెం సొసైటీ చైర్మన్ బాల నరసింహ, పాలకవర్గం,ఎన్డీసీసీబీ బ్రాంచ్ మేజర్ రాగిణి,(మునుగోడు ) అనుముల భరత్,(చండూరు ) ఉదయ్, (గుర్రంపోడు) మునుగోడు బ్యాంక్ సూపర్వైజర్ నరేష్,ఎఎంసి డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, ఎస్ కే హైమద్,5 సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు,పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 6 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మేళచెరువు ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పరిశీలించారు.అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీళ్ల డబ్బాలను అందించి ఎండదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.పనులతో పాటు ప్రాణాలను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి ,వార్డు సభ్యులు, సూరపల్లి వెంకటేష్,సభావత రఘునాయక్,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్ ,ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు నరసింహ,టెక్నికల్ అసిస్టెంట్ భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రైమ్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గునిగంటి రాజు గౌడ్, బద్దుల పెద్ద మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, ఎండి హర్షద్, కారోబార్ పున్నం యాదగిరి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**మునగాల మే06 (విజన్ ఆంధ్ర)**



జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాలే సామేలు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల ప్రకటించిన నూతన జిల్లా కమిటీలో ఆయనకు ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా బరాఖత్ గూడెం గ్రామ పార్టీ నాయకులు కాలే సామేలు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సామేలు ను శాలువాలతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, నాయకులు కోలిశెట్టి బుచ్చి పాపయ్య, గన్నా నర్సింహ రావు, కాసర్ల వెంకట్, జె.వి. ఓరుగంటి రవి, ఉప్పల నాగిరెడ్డి, వీరారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి, పాషా, పాల్గొన్నారు.

## గిరిజనులు నా కుటుంబ సభ్యులు

**దామరచర్ల, మే:6 ( విజన్ ఆంధ్ర ):**



గిరిజనులను నా కుటుంబ సభ్యులు గా భావిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చెప్పారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి దామరచర్ల మండలం లోని కె జె ఆర్ కాలనీ లో ఇందిరమ్మ ఇల్లుల నూతన గృహ ప్రవేశాలను బుధవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు.గిరిజనులు అంటే మొదటి నుండి కూడా తనకు ఎంతో అభిమానం అన్నారు.క్రమంగా వారు నా కుటుంబ సభ్యులు గా భావించేలా అనుబంధం ఏర్పడిందని చెప్పారు. గిరిజనుల అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఈ రోజు వారు గృహ ప్రవేశాలు చేస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దు నాయక్ , కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ డీసీసీ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగు నాయక్ , సర్పంచ్ డి సుజాత వార్డ్ మెంబర్ లు డి. బాలు నాయక్ ,డి. రాజీ బాయి ,డి. పార్వతి,డి . కమల , డి. సాయి కుమార్,డి. సంతోష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

**నడిగూడెం, మే 06 ( విజన్ ఆంధ్ర):**



మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గా కొల్లు రామారావుతో పాటు పాలకవర్గ సభ్యులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గాల ఎన్నికలు జరిగేంతవరకు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో, ప్రస్తుత పాలకవర్గం తిరిగి బాధ్యతలు చేపట్టింది.జిల్లా సహకార సంఘం అధికారి కోర్టు ఉత్తర్వులను స్థానిక సంఘం సీఈఓకు పంపగా, సీఈఓ చైర్మన్ మరియు డైరెక్టర్లకు అధికారికంగా అందజేశారు. అనంతరం వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొల్లు రామారావు మాట్లాడుతూ, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా రైతులకు విత్తనాలు, ఎరువులు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది ఉపేందర్, శ్రీను, బీరవెల్లి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అత్యాశకు పోవద్దు.. సైబర్ మోసాల బారిన పడొద్దు

నడిగూడెం, మే 06 ( విజన్ ఆంధ్ర ):



అత్యాశకు లోనై సైబర్ మోసాల బారిన పడవద్దని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ప్రజలను హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే 100కు తెలియజేయాలని, నేరాల నివారణలో ప్రజలు పోలీసులతో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "పోలీస్ ప్రజా భరోసా" కార్యక్రమంలో బుధవారం నడిగూడెం పోలీస్ ఆధ్వర్యంలో చాకిరాల గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.నేరాల నిర్మూలనలో ప్రజల పాత్ర కీలకమని, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా వంటి అంశాలపై సమాచారం అందించాలని కోరారు. ప్రజల రక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. మహిళలపె,బాలలపై వేధింపుల విషయంలో 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.?క్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చాకిరాల సర్పంచ్ చిర్రా రమ్య పాల్గొని పోలీసుల సూచనలను పాటిస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పండుగ శుభారంభం

గుండాల, మే 06 (విజన్ ఆంధ్ర):



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పండుగ ఘనంగా ప్రారంభమైంది. మ్రండలంలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన ఆకుల పద్మ కుమారుడు ఉదయ్, వెల్మజాల గ్రామానికి చెందిన సంగీ సంధ్యారాణి, బాలరాజు తమ కొత్త ఇళ్లలో గృహప్రవేశం నిర్వహించగా, ఎమ్మెల్యే స్వయంగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కలగడం మా ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మపథకం ద్వారా పేదల జీవన స్థితిని మెరుగుపరుస్తున్నాం. లబ్ధిదారులు ఈ ఇళ్లలో సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.ఈ వేడుకలో భాగంగా లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ధ్యాప కృష్ణారెడ్డి,లింగాల బిక్షం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలూరు రామ్ రెడ్డి, సూదగాని రామచంద్రయ్య గౌడ్ పొడిచెట్టి వెంకన్న, కెమెడీ రవికుమార్పాల్గొన్నారు.

## గుంతలతో గజిబిజి రహదారి

**సొంత ఖర్చులతో పూడ్చిన ట్రాఫిక్ ఎస్ఐ.**

**కోదాడ, మే 06 (విజన్ ఆంధ్ర):**




కోదాడపట్టణంలోని మేళ్లచెరువు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డిసొంత ఖర్చులతో గుంతలను పూడ్చించారు. కొంతకాలంగా ఈ రహదారి దెబ్బతిని, పెద్ద గుంతలు ఏర్పడటంతో రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం ఆలస్యమవుతుండటంతోమంగళవారం సాయంత్రంసిబ్బందితో కలిసి గుంతల్లో గ్రావెల్, సిమెంట్ మిశ్రమం వేసి సమతలీకరణ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా బైరెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ, "ప్రజల భద్రతే ముఖ్యమని భావించి తక్షణ చర్యలు చేపట్టాం. రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడానికి సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లాం" అని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లు బాల్త్ శ్రీనివాస్, నరహరి, ఘంటా సత్యనారాయణ, హోంగార్డు లు శేఖర్ రెడ్డి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.